page 3_01 page 3.qxd 02-05-2026 PM 10:29 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
3 మే 2026 ఆదివారం పేజీలు 4

# ఘనంగా శ్రీ పేట లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి
- జై చెన్నకేశవ గోవిందనామాలతో.. గడివేముల



**గడివేముల, మే 02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ పేటలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవ కార్యక్రమం శనివారంనాడు కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను రథంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం రథోత్సవ కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, గ్రామ నాయకులు, గ్రామపెద్దల ఆహ్వానం మేరకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొని పేట చెన్నకేశవస్వామి మరియు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రథాన్ని లాగడానికి ముందుకొచ్చారు. రథం పురవీధులగుండా పయనిస్తున్నంత సేపు జై చెన్నకేశవ, గోవింద నామస్మరణలతో మార్మోగింది. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్రరెడ్డి పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్రరెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, ఆలయ ఈవో టి.హనుమంతరావు, దేశం రామచంద్రరెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, బోధనం విజయభాస్కర్, బీవీఎన్ రాజు, గడిగరేవుల శ్రీనివాసులుయాదవ్, పిల్లలు, పెద్దలు, మహిళలు, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేడుకల్లో.. విషాదం..!

**గుడికల్ ఉరుసు ఉత్సవ వేడుకల్లో తీవ్ర విషాదం**
**కళ్లముందే బిడ్డ నీటిలో మునిగిపోయింది**
**గజ ఈతగాళ్ల గాలింపు చర్యలు.. భక్తుల్లో తీవ్ర దిగ్భ్రాంతి**

**కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గుడికల్ గ్రామంలో గురువారం నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రసిద్ధ గుడికల్ దర్గా ఉరుసు ఉత్సవాల వేళ, సంతోషంగా వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఒక కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే..**



**ఎమ్మిగనూరు క్రైం, మే 02 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన రజియా బేగం, తన ఏడేళ్ల కుమార్తె అఫ్రిన్ సహా ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఉరుసు వేడుకల కోసం గుడికల్ చేరుకున్నారు. దర్గా దర్శనానికి వెళ్లే ముందు, కాలకృత్యాలు తీర్చుకుని కాళ్లు చేతులు కడుక్కునేందుకు వారు సమీపంలోని చెరువు వద్దకు వెళ్లారు. అయితే, చెరువులోకి దిగిన క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి తల్లి రజియా బేగం, చిన్నారి అఫ్రిన్ ఒక్కసారిగా లోతైన నీటిలోకి వెళ్లిపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి నీటిలోకి దూకారు. తల్లి రజియా బేగంను క్షేమంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలతో కాపాడగలిగారు. కానీ, చిన్నారి అఫ్రిన్ మాత్రం నీటి ప్రవాహంలో చిక్కుకుని గల్లంతయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కళ్లముందే బిడ్డ నీటిలో మునిగిపోవడంతో తల్లిదండ్రుల ఆక్రందనలు మిన్నంటాయి. భక్తులతో కళకళలాడాల్సిన ఉరుసు ప్రాంగణం, ఈ ప్రమాదంతో ఒక్కసారిగా మూగబోయింది. ఈ ఘటన స్థానికంగానూ, ఉత్సవాలకు వచ్చిన భక్తుల్లోనూ తీవ్ర దిగ్భ్రాంతిని నింపింది. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. ఈ ఘటపై కేసు నమోదు చేసిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# దేవుని మాన్యం..
# అక్రమార్కుల చేతిలో..!

• వివరాలు 2లో



- ఇద్దరు అధికారులు కలిసి సర్వే నిలిపివేశారని ఆరోపణ
- తహశీల్దార్, ఈవో తీరుపై అనుమానాలు
- ముడుపులు, రాజకీయ ఒత్తిడికి తలొగ్గారా..!?

**కొద్ది సంవత్సరాల నుండి దేవుని మాన్యం అక్రమార్కుల చేతిలో చక్కర్లు కొడుతుంది. శ్రీఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన మాన్యం భూముల సర్వేను మండల తహశీల్దార్ అబ్దుల్ వహాబ్, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఇద్దరు కలిసి అర్థాంతరంగా నిలిపివేయడం తీవ్ర దుమారం లేపుతుంది. దేవుడి ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత గలిగిన ఇద్దరు అధికారులే అక్రమార్కులకు సహకరిస్తున్నారని గ్రామస్థులు బహిరంగంగా అరోపిస్తున్నారు.**

**నందవరం, మే 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నదికైరవాడి గ్రామానికి చెందిన శ్రీఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన సుమారు 23.98 ఎకరాల భూమి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో ఆంజనేయస్వామి భూమికా రికార్డుకు ఎక్కాయి. భూముల హద్దులు తేల్చేందుకు నదికైరవాడి గ్రామం గ్రామసర్వే నం.4 యొక్క సరిహద్దులు చూపడానికి అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ డిపార్టుమెంట్ తహశీల్దార్ రాసిన లేఖమేరకు ఆర్‌సి నం.ఏ6/333/2026 రెవిన్యూ తేది 23-04-2026న మండల అధికారులకు అదేశాలు జారీచేయడం జరిగింది. నదికైరవాడి గ్రామ సర్వే నం.4/ఎల్‌పీఎం నం.110 నందు విస్తీర్ణం 23.98 ఎకరాల భూమిని సర్వేచేసి సరిహద్దులను చూపడానికి నదికైరవాడి సర్వేయర్ వారు 2-05-2026 తేదిన సదరు గ్రామానికి ఉదయం 10.30 సర్వే ప్రారంభిస్తామని అధికారులు గ్రామ ప్రజలకు సూచించారు. సర్వే ప్రారంబిస్తామన్న ఇరువురు సుమారు 2 గంటలైనా అక్కడికి చేరుకోలేదు. గ్రామస్థులు ఆరాతీయగా స్థానిక ఎమ్మెల్యే నుండి ఫోన్ వచ్చింది. ఇప్పుడే అపేయండి అని సార్ చెప్పారు అని అధికార సిబ్బందికి చెప్పినట్లు సమాచారం..

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి బీసీ, జిల్లా కలెక్టర్



**కొలిమిగుండ్ల, మే 2, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శివాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాల చేతులమీదుగా ఉచిత మినరల్ వాటర్ ప్రారంభించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార, జలహారతి కార్య క్రమంలో భాగంగా మండల పరిధిలోని హనుమంతుగుండం గ్రామంలోని పెద్దచెరువులో పూడితీత కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారిలు పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శివారెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, జయలక్ష్మిరెడ్డి తదితర గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాతి దూలం పోటీలు ప్రారంభం..



**చాగలమర్రి, మే 2 ,ప్రభాతవార్త :** చాగలమర్రిలో వెలసిన అత్యంత మహిమ కలిగిన హజరత్ కట్టమీద దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా వృషభములతో బండలాగుడు పోటీలను ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ శనివారం ప్రారంభించారు. రాతిదూలం పోటీలలో గెలుపొందిన వృషభ యజమానులకు బహుమతులను అందజేశారు. బండలాగుడు పోటీలలో వివిధ గ్రామాల నుండి బండలాగుడు వృషభములు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎమ్మెస్‌అన్సర్ భాష, కొలిమి సోదరులు, అనీఫ్, మోలాలి, వివిధ గ్రామాల కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులు అరెస్ట్

**ఆదోని మే 2 ప్రభాతవార్త :** గణేకల్ గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి హత్య కేసులో నిందితులను శనివారం అరెస్ట్ చేసినట్లు తాలూకా సిఐ నల్లప్ప తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు ఏప్రిల్ 28వ తారీఖున గణేకల్ గ్రామంలో హనుమంత్ రెడ్డి అనే వ్యక్తిని గొడ్డలితో దాడి చేసి అతి కిరాతకంగా నరికి చంపిన వ్యక్తిని శనివారం మధ్యాహ్నం దాదాపు ఒంటి గంట పది నిమిషాలు సమయంలో కల్లూరు వెంకటేశ్వర్లను గనేకల్ గ్రామ ఆర్చి దగ్గర రూరల్ సీఐ నల్లప్ప అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిని పట్టుకోవడానికి త్వరితగతిన పట్టుకోవడానికి కృషిచేసిన పెద్ద తుంబలం ఎస్సై విద్య శ్రీ. సిబ్బంది గోపాల్. వెంకటేష్ నాయక్. రంగస్వామి. నరసింహులు. బంగారప్పలను సీఐ అభినందించాడు.



## పల్లెలో అన్న క్యాంటీన్ ప్రారంభం

– మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి గణియా

**బనగానపల్లె, మే 2 ప్రభాతవార్త:** పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆర్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి ప్రారంభించారు. క్యాంటీన్ ప్రారంభం అనంతరం మంత్రి, కలెక్టర్ స్వయంగా పేద ప్రజలకు ఆహార పదార్థాలను వడ్డించారు. అనంతరం వారు సామాన్య ప్రజలతో కలిసి క్యాంటీన్‌లో భోజనం చేసి, అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. క్యాంటీన్ నిర్వహణలో పరిశుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరేంద్ర నాథ్ రెడ్డి తాసిల్దార్ రాజీవ్‌రెడ్డి ఎస్ఐ కల్పన రెవిన్యూ సిబ్బంది ఆయా శాఖల అధికారులు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## కుటుంబాలపై దాడులు.. వైసీపీ సంస్కృతి



: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆగ్రహం.

**ఆదోని మే 2 ప్రభాతవార్త :** కుటుంబాలపై దాడులు వైసిపి పార్టీ సంస్కృతి అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆది గుడిసె కృష్ణమ్మ అన్నారు. శనివారం కృష్ణమ్మ నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పై వైసీపీ పార్టీ కార్యకర్త సోషల్ మీడియాలో చేసిన అత్యంత అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఒక ప్రజాప్రతినిధి పై దాడి చేసే విధంగా మాట్లాడటం రాజకీయ సంస్కృతి కాదు. చంపడానికైనా, చావడానికైనా సిద్ధం" వంటి బెదిరింపులు చేయడం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా సమాజంలో అశాంతి సృష్టించే ప్రమాదకర చర్య. ఇలాంటి వ్యాఖ్యలు వైసీపీ పార్టీ నీచ రాజకీయాలకు, వారి అనుచిత సంస్కృతికి ప్రత్యక్ష నిదర్శనం. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయవచ్చు, కానీ వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు అస్సలు అంగీకారయోగ్యం కావు. తెలుగుదేశం పార్టీ తరపున మేము స్పష్టంగా చెబుతున్నాము: ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి సోషల్ మీడియా దుర్వినియోగంపై పోలీస్ శాఖ వెంటనే కేసు నమోదు చేయాలి ప్రజాప్రతినిధుల భద్రతను ప్రభుత్వం నిర్ధారించాలి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ , కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. చివరిగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఇలాంటి అశ్లీల, హింసాత్మక రాజకీయాలకు పూర్తి స్థాయిలో చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని మేము స్పష్టం చేస్తున్నాము.



## శ్రీశైలం ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ ఆవుట్..?

: విధుల నిలుపుదలకు రంగం సిద్ధం..?

**శ్రీశైలంప్రాజెక్టు, మే02, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో గడువు ముగిసిన ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ ఆవుట్...?అన్న సమాచారం క్షేత్రంలో వైరల్‌గా మారింది. గడువు ముగిసిన ఏపిఆర్‌ఓ దేవస్థానంలో రెండు మూడు నెలల పాటు దేవస్థానం ఉద్యోగిలా చలామణి కావడం ఉద్యోగులకు అశ్చర్యంకు గురిచేసింది. గడువు ముగిసిన అవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ కొనసాగింపుపై దేవస్థానం పాలకమండలిలో కూడా తిరస్కరణ వైపే మొగ్గ చూపడం జరిగింది. నూతనంగా శ్రీశైలందేవస్థానంకు ఏపిఆర్‌ఓ పోస్టును భర్తి చేస్తు దేవదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్(ఎఫ్‌ఎసి)వారు శ్రీశైలదేవస్థానం క్షేత్రపాలనాధికారికి ఉత్తర్వులను జారి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపధ్యంలోనే కమీషనర్ ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకోని శ్రీశైలదేవస్థానం ఈఓ ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓను విధుల నుండి నిలుపుదల చేసేందుకు సమాలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈక్రమంలోనే పాలకమండలి సమావేశం తదుపరి గడువు ముగిసిన ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓను విధులకు తంబు వేసేందుకు అనుమతించవద్దు అన్న సంకేతాలు ఈఓ ఇచ్చినట్లు క్షేత్ర ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. దేవదాయశాఖ ఉన్నతాధికారులు నూతనంగా ఏపిఆర్‌ఓ పోస్టును భర్తి చేయడంతో ఉత్తర్వులను అమలు పరుస్తూ తీసుకునే నిర్ణయంలో భాగమే గడువు ముగిసిన ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓను నిలుపుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఉద్యోగుల్లో గుసగుసలు వినబడుచున్నాయి. క్షేత్రపాలనాధికారి గడువు ముగిసిన ఆవుట్‌సోర్సింగు ఏపిఆర్‌ఓను విధుల్లో నుండి తోలగించడం జరిగిందని ఆధికారికంగా ఉత్తర్వులను వెల్లడిపరిచే అవకాశం ఉందని సమాచారం. క్షేత్రపాలనాధికారి నిర్ణయాలు దేవస్థానం ఉద్యోగుల పట్ల పారదర్శకంగానే ఉంటాయన్నా నమ్మకం ఉద్యోగుల్లో నెలకొనడం హర్షించదగ్గ విషయం.

## ఖాళీ భూమి కనిపిస్తే భూకబ్జాలకు పాల్పడుతున్న టిడిపి నాయకులు



**కర్నూలు అర్బన్ మే 2 ప్రభాతవార్త :** కల్లూరు మండలం బస్తిపాడు గ్రామ పొలిమేరలో ఉన్న సమాధులపల్లెలో కోట్ల విలువైన గ్రామకంఠం భూమిని టిడిపి నాయకుల కబ్జాయత్నాన్ని అడ్డుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిసమాధులపల్లె గ్రామ కంఠంను సందర్శించి పరిశీలించిన అనంతరం కాటసాని మాట్లాడుతూఖాళీ భూమి కనిపిస్తే చాలు భూకబ్జాలకు పాల్పడుతున్న టిడిపి నాయకులని గ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా కేటాయించిన కోట్ల రూపాయల విలువైన భూమిని టిడిపి నాయకులు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారుఈ దౌర్జన్యాలు, అక్రమ కబ్జాలను ఖచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారువైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జా చేసిన భూములను ప్రజలకే తిరిగి అందిస్తామని హామీ ఇచ్చారుకబ్జాదారులకు వత్తాసు పలికే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడటం మా బాధ్యత, కబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నాయకులు బస్తిపాడు కల్లా వెంకటరమణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, రెమదూరు నారాయణరెడ్డి, చిన్నటేకూరు ఈశ్వరయ్య, పెద్దటేకూరు హనుమంత రెడ్డి, ఉలిందకొండ ఏవి రమణారెడ్డి, మార్కాపురం మద్దిలేటీ, చాంద్ భాషా, పందిపాడు శివ శంకర్ రెడ్డి, లక్ష్మీపురం సత్యం రెడ్డి, వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు నారాయణరెడ్డి, దండు లక్ష్మి కాంత్ రెడ్డి, అక్కిమి హనుమంత రెడ్డి, సాయి కృష్ణ, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు..




## మొలగవల్లిలో గౌరమ్మ అంతిమయాత్రకు.. జనసంద్రం.. !

: తల్లి పాడె మోసిన కె. రామకృష్ణ భావోద్వేగం..
: రాజకీయ భేదాలకు అతీతంగా గౌరమ్మకు ఘన నివాళులు..

**ఆలూరు, మే 2, ప్రభాతవార్త :** గౌరమ్మ అంత్యక్రియల్లో కె. రామకృష్ణ ఆత్మీయత హృదయాలను కదిలించింది సిపిఐ, టిడిపి, వైఎస్సార్సీపీ, కాంగ్రెస్ వరకు ఏకవేదిక.. గౌరమ్మ సేవలను స్మరించిన రాష్ట్ర నాయకత్వం



2లో



# మొలగవల్లిలో గౌరమ్మ అంతిమయాత్రకు..జనసంద్రం..!



**(మొదటి పేజీ తరువాయి ) :** ఆలూరు ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం శనివారం అపార విషాదంలో మునిగిపోయింది. సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ మాతృమూర్తి గౌరమ్మ అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకుల సమక్షంలో అత్యంత భావోద్వేగభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. గౌరమ్మ మరణంతో గ్రామమంతా విషాద ఛాయలు అలుముకోగా, ఆమెను చివరిసారి చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. తల్లిపై తనకున్న అపారమైన ప్రేమ, గౌరవాన్ని చాటుతూ కె. రామకృష్ణ స్వయంగా తల్లి పాడె మోసి అంతిమయాత్రలో పాల్గొనడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ప్రజా ఉద్యమాల్లో కఠిన నాయకుడిగా కనిపించే రామకృష్ణ, తల్లి పట్ల కుమారునిగా చూపిన ఆత్మీయత హృదయాలను కదిలించింది. అంత్యక్రియలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సిపిఐ, సిపిఎం, టిడిపి, వైఎస్సార్సీపీ, కాంగ్రెస్, జనసేన తదితర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అన్ని పార్టీల నాయకులు ఒకే వేదికపై చేరి గౌరమ్మ కు నివాళులు అర్పించడం ఆమె పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించింది. సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు రైతు, కార్మిక, యువజన సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తల్లిని కోల్పోయిన కె. రామకృష్ణ కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా సానుభూతి వెల్లువెత్తుతుండగా, గౌరమ్మ ఆశయాలు, విలువలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, రామాంజనేయులు, జగదీష్, కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం నాయకుడు జగన్నాథం, సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నంద్యాల జిల్లా రంగనాయుడు, భీమలింగప్ప, అనంతపురం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు రాజారెడ్డి, మల్లికార్జున, కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శులు సిపిఐ మునేప్ప, లెనిన్ బాబు, నబి రసూల్, రాజా సాహెబ్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, అనంతపురం జిల్లా శ్రీరాములు, లింగమయ్య, రమణ, నాగార్జున, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్, చంద్రశేఖర్, ఎమ్మిగనూరు సిపిఐ తాలూకా, కార్యదర్శి రంగన్న, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, కారుమంచి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుల రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు రైతు సంఘం తాలూకా అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, జనసేన దళ్ రాష్ట్ర నాయకుడు మురళి, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ, రాధాకృష్ణ, అంజిబాబు, టిడిపి నాయకులు రామ్నాథ్ యాదవ్, నగరడోన కిష్టప్ప, అరికెర ఆంజనేయ, మద్దిలేటి, మసుద్ వలి, పటేల్ యాదవ్, సీనప్ప, ప్రసాదు, కాంగ్రెస్ పార్టీ పూల రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీరాములు, తిక్కన్న, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు నాగరాజు గౌడ్, ఐజెయు నాయకులు కొండప్ప, నాగరాజు, చంద్రబాబు ఫోన్‌లో పరామర్శ.. సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ మాతృమూర్తి గౌరమ్మ మరణం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. గౌరమ్మ మృతిపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, రామకృష్ణ ధైర్యం చెప్పారు. రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో నివాళులు అర్పించారు.

## దేవుని మాన్యం.. అక్రమార్కుల చేతిలో..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీంతో సర్వే వెనక జరిగిన వ్యవహారంపై అనుమానాలు మొదలయ్యాయి. అందుకు ప్రధాన ఆరోపణలు దేవస్థాన భూములు అక్రమించిన ఒక ప్రభావంత మైన వ్యక్తి నుండి భారీగా ముడుపులు అందాయని ఆ డీల్‌లో అధికారపార్టీ రాజకీయ ప్రముఖుడు, ఇద్దరు అధికారుల పాత్ర ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. సర్వే అగిపోవడానికి ముందు ఓ స్థానిక ప్రజాప్రతినిధి నుంచి ఇద్దరు అధికారులకు ఫోన్‌లు వచ్చాయని ఆ తరువాతనే సర్వే అగిపోయిందని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ సర్వే విషయంపై పూర్తి విచారణ చేపట్టి గ్రామంలో ఉన్నటువంటి దేవాలయాల భూములను కాపాడి న్యాయం చేయాల్సిందిగా అధికారులను కోరుతున్నారు. దేవాలయాల భూములపై ఏ ప్రజాప్రతినిధి అయినా ఎలాంటి అధికారులైనా తప్పుదోవపట్టిస్తే ప్రజలు ఊరుకోమని వెంటనే గ్రామం నుండి మండలం వరకు ధర్నాలు చేస్తామని ప్రజలు హెచ్చరించారు. **అధికారుల వివరణః** తహశీల్దార్ అబ్దుల్ వహాబ్‌ను చరవాణి ద్వారా వివరణ కోరగా టెలికాన్ఫరెన్స్‌లో ఉన్న మీతో మాట్లాడడానికి సమయం సరిపోదు. మీరు చరవాణిని నిలిపివేయమని తెలిపారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాత్రం మేం సిద్ధంగానే ఉన్నా పై అధికారుల నుండి ఒత్తిడి వల్ల సర్వేను మూడు రోజులు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరి మాటలు పొంతనలేకుండా ఉండడంతో గ్రామస్థుల అనుమానాలు మరింత బలపడ్డాయి.

## సచివాలయాలు అకస్మికంగా తనిఖీ

**– తహశీల్దార్ నాగవీణ**



**రుద్రవరం, మే 2, ప్రభాతవార్తః** మండల కేంద్రం రుద్రవరంలోని 2, 3, సచివాలయాలను తహశీల్దార్ నాగవీణ శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని పాటించని పక్షంలో శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ పలు సమస్యలపై వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సచివాలయా ల్లోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రస్తుత జనగణన జరుగుతున్న వాటి పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణలో పారదర్శక పాటించాలని సిబ్బందికి ఆమె సూచించారు. పంచాయితీ కార్యదరి ్శ సునీల్‌కుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## నజ్జలా! చంద్రబాబు ఎప్పుడూ కక్షసాధింపులను ప్రోత్సాహించలేదు..

**– టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకెపోగు ప్రభాకర్**



**కర్నూలు హాస్పిటల్, మే 2, ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకెపోగు ప్రభాకర్, వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అనర్హమని ఆయన అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన చర్యలను గుర్తుచేసిన ప్రభాకర్, టిడిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయించిన ఘటనలను ప్రస్తావించారు. ప్రజలు అప్పట్లో ఇచ్చిన తీర్పుతో వైసీపీని తీవ్రంగా తిరస్కరించారని, అయినప్పటికీ వారు ఇంకా తప్పుడు ప్రచారాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేస్తున్నాయని, దాన్ని జీర్ణించుకోలేకనే వైసీపీ నాయకులు కక్షసాధింపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారాలు మానుకొని బాధ్యతగా వ్యవహరించాలని సజ్జలకు హితవు పలికారు.

## రాష్ట్ర తైక్వాండోకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన



**కర్నూల్ స్పోర్ట్స్, మే 2, ప్రభాతవార్త :** స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆవరణములో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గోవిందా రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను పరిచయం చేసుకొని అభినందించారు. ఆయన మాట్లాడుతూ కర్నూలుజిల్లా నుండి 21క్రీడాకారులు ఎంపికఅవ్వడం విశేషం అబ్బాయిలతోసమానంగా అమ్మాయిలు కూడా మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడల్లో పోటీపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని పాఠశాలల్లో చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణిస్తున్నారని విద్యార్థులకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహిస్తున్నారని అయితే విద్యార్థులు చెడు వ్యసనాలకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందని తెలియజేస్తూ కర్నూలు జిల్లాకు రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలియజేశారు. విశిష్ట అతిథి ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 5 నుండి 7 వరకుడు రోజుల పాటు ఛాంపియన్షిప్ లో విద్యార్థులు సబ్ జూనియర్ క్యాడెట్ మరియు జూనియర్ విభాగాలలో పాల్గొంటున్నారు అని తెలియజేశారు. తైక్వాండో ఇన్చార్జి సెక్రెటరీ సతీష్ కుమార్ శిక్షకులు శివన్న మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బండిమెట్ట పీహెచ్‌సీలో హెచ్‌పీవీపై అవగాహన



**కర్నూలు హాస్పిటల్, మే 2, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని బండిమెట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ మహేశ్వరప్రసాద్ మే 2న సందర్శించారు. తల్లుల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ గురించి వివరించారు. మహిళల్లో రుతుక్రమ సమయంలో లేదా లైంగిక సంబంధం తర్వాత అసాధారణ రక్తస్రావం, నడుము నొప్పి, కాళ్ల వాపు, అలసట, బరువు తగ్గడం, చెడు వాసనతో కూడిన యోని స్రావాలు వంటి లక్షణాలు గర్భాశయ ముఖ క్యాన్సర్ సూచనలుగా గుర్తించాలని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కిషోర బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత అవసరమని, ముఖ్యంగా 14 నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న అమ్మాయిలకు ఈ టీకా ఇవ్వడం ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి రక్షణ లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ముషాహిద్ చౌదరి, నర్సులు సుజాత, జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ హమీదా తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలి

**– డీఎస్పీకి కాంగ్రెస్ వినతి**



**ఎమ్మిగనూరు టౌన్, మే 2, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డీఎస్పీ ఎన్. భార్గవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాశీం వలి మాట్లాడుతూ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు, పత్తికొండ, ఆదోని, అలాగే తెలంగాణ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, గ్రామాల్లో జరిగే ఘర్షణల కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగుల వద్ద చిన్నపాటి గొడవలు, వివాదాలు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. గత పది రోజుల క్రితం ఆసుపత్రిలో ఒక మహిళపై హత్య జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, ఆసుపత్రి పరిధిలో దొంగతనాలు మరియు ఇతర అసాంఘిక చర్యలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. రోగులు, ప్రజలు మరియు వైద్య సిబ్బంది భద్రత దృష్ట్యా వెంటనే పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని డీఎస్పీ భార్గవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ యాదవ్, షబ్బీర్ దేశాయ్, గోనెగండ్ల కాసిం, రాజశేఖర్ ఆచారి, ముస్తఫా, నరసప్ప, శేషాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన ఎంపీపీ, సభ్యులు..



**వెల్దుర్తి, మే 2, ప్రభాతవార్త :** మండల గ్రామ పంచాయతీ అధికారులపై ఎంపీపీ దేశాయ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో జెడ్పిటిసి సుంకన్న ఎంపీటీసీ సభ్యులతో కలిసి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీపీ దేశాయి లక్ష్మి దేవమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో ప్రజలకు అందే సేవల గురించి వివరించారు. అనంతరం వైకాపా ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, మండల వైకాపా కన్వీనర్, ఎంపీటీసీ సభ్యులు బొమ్మన రవి రెడ్డి, మండల జడ్పిటిసి దాది పోగు సుంకన్న లు మాట్లాడారు. గత మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకై తీర్మానం చేసి ఆమోదించిన ఎస్టిమేషన్లను ఇవ్వాలని పిఆర్ఏఇగా ఉన్న జాకీర్ హుస్సేన్ ను ఆదేశించగా మీ పదవి ఉన్నంతకాలం నేను ఇవ్వలేనని తెలిపినట్లు సమావేశంలో వారు వివరించారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులకు లిఖితపూర్వకంగా ఇచ్చామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీటీసీ సభ్యులు రవి రెడ్డి మాట్లాడుతూ వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా దళిత మహిళ ముత్యాల శైలజ ఉండడంతో దాదాపు మూడు కోట్ల పనులకు సంబంధించి ఈవో లక్ష్మీనాథ్ బిల్లులు చెల్లించలేదని దీంతో మాజీసర్పంచ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ఈ రెండు విషయాలపై సర్వసభ్య సమావేశం లో ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్, జడ్పిటిసి దారి పోగు సుంకన్న, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, ఏవో అక్బర్ బాషా, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు నాగార్జున రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బాగాని మాలిక్ బాషా, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష కట్టారు.. డీలర్ షాప్ సీజ్ చేశారు..!

**: డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి**



**డోన్, మే 2, ప్రభాతవార్త :** డోన్ మండలంలోని ఎస్ వలసల గ్రామంలో దాదాపు 16 సంవత్సరాలుగా డీలర్ గా పనిచేస్తూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండల డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొనసాగు తున్నాను కేవలం అధికార పార్టీ నాయకులు అండతో డోన్ రెవిన్యూ అధికారులు ప్రత్యేకంగా వలసల గ్రామంలో డీలర్ షాపును సీజ్ చేయాలని ఏకైక లక్ష్యంతో రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల అధికారులు శనివారం గ్రామం చేరుకొని రేషన్ షాపులో తక్కువ తూకము వేస్తున్నావు అంటూ కొంతమంది టిడిపికి చెందిన రేషన్ కార్డులు హోల్డర్లను పిలిపించుకొని తక్కువ వేస్తున్నారని వారితో చెప్పించుకునే అధికారులు వారి మాటలకు కట్టుబడి షాప్ ను సీజ్ చేశారని డీలర్ సుదర్శన్ రెడ్డి ఆరోపించారు గ్రామంలో అధికార పార్టీ నాయకుల అండతో కొంతమంది ప్రత్యేకంగా వచ్చి తప్పుడు సమాచారం మేరకు వచ్చి సీజ్ చేశారని డీలర్ ఆరోపించారు గతంలో కూడా రెండుసార్లు విజిలెన్స్ అధికారులు వచ్చినప్పటికీ వారికి ఎటువంటి సమస్యలు లేవని తెలిసి వెళ్లిపోయిన విషయం అధికారులు కూడా తెలిసింది అయినా ప్రతి నెల రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా వలసల గ్రామం పైనే ప్రత్యేక నిగపెట్టి ఎలాగైనా షాపును సీజ్ చేయాలని ఏకైక లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని వాపోయారు ఎవరు ఏం చేసినా తాను తప్పు చేయనంతవరకు ఎవరికి భయపడను హైకోర్టును ఆశ్రయించి అవసరమైతే సుప్రీంకోర్టు కైనా వెళ్లి తన నిజాయితీని నిరూపించుకుంటారని డీలర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

## వీధి దీపాలు లేక ప్రజలకు ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు..!?



**కౌతాళం, మే 2, ప్రభాతవార్త:** కౌతాళం మండల కేంద్రంలో గత 15 రోజులుగా పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలకు అమర్చిన వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా బయటకు తిరగాలన్న భయంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు రాకపోక లకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సర్పంచ్‌లు ఉన్నప్పుడు సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించే వారు. కానీ ప్రస్తుతం అధికారుల ఆధీనంలో ఉన్న గ్రామ పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని, కనీసం వీధి దీపాల మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా.. ప్రభుత్వ విద్యార్థుల ఫలితాలు గర్వకారణం



**ఆదోని, మే 2, ప్రభాతవార్త :** కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. శనివారం తన స్వగృహంలో ఆదోని నియోజకవర్గంలో 580 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన ఆదోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ విద్యార్థినీలు అంబిక (580), మహేశ్వరి (577), చైత్ర (575), ప్రధానోపాధ్యాయుడు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు సునీల్ రాజ్ కుమార్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతోనే రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో గర్వకారణమని అన్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో మరిన్ని మంచి ఫలితాలు సాధించేలా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. నాడు స్కూళ్లలో అడ్మిషన్ ఫుల్ అని నారా లోకేష్ గర్వంగా ట్వీట్ పెట్టిన నేడు ఆదోని నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ విద్యార్థినిలు పది ఫలితాల్లో ఉన్నతనమైన ఫలితాలు సాధించడంపై ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీ టీం సభ్యులు నాగరాజ్ స్వామి, హుస్సేన్ బాషా పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**హాలహర్వి, మే 02, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన హాలహర్విలో కడుపునొప్పి తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు.... హాలహర్వి గ్రామానికి చెందిన శేఖర్(36) అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఆదోని, ఆలూరు తదితర పట్టణాల్లోని ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నాడు. అయినా కడుపునొప్పి తగ్గలేదు. దీంతో మనస్థాపానికి గురై గత నెల 28వ తేదీన సాయంత్రం ఇంటి నుంచి బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. బహిర్భూమికి వెళ్లిన శేఖర్ ఐదు రోజులైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులకు సమాచారం అందించారు. ఎక్కడా ఆచూకీ లభించలేదు. శనివారం కస్తూర్బా పాఠశాల వెనక ఉన్న వంకలో శేఖర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన పశువుల కాపరులు సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని కిందకు దించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. మృతుడికి భార్య విజయలక్ష్మి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న శేఖర్ మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## ఇది వర్షాకాలమనుకుంటే పొరపాటే..!

**– మొలకెత్తుతున్న వరిపైరు – వృధాగా పారుతున్న నీరు – పనిచేయని తూముషట్టర్**



**రు ద్రవరం, మే 2, ప్రభాతవార్తః** మండల కేంద్రం రుద్రవరం సమీపంలోని రంగారెడ్డి చెరువుకింద ఉన్న వరి పంట పొలాలపై పారుతున్న నీరును చూసి వర్షాకాలం అనుకుంటే పొరపాటే. మండల కేంద్ర సమీపంలోని రంగారెడ్డి చెరువు తూము షట్టర్ పనిచేయకపోవడంతో నిల్వ ఉండాల్సిన నీరు చెరువుకు ఎగువన ఉన్న వరి పంట పొలాలపై నీరుపారుతుండడంతో వరి పైరు మొలకెత్తుతూ రైతులకు తీవ్ర నష్టం కలిగే సంఘటన చోటుచేసుకుంది. గతవారం గాలివాన భీభత్సానికి వరిపైరు కిందపడడంతో వరిపైరుపై రంగారెడ్డి చెరువు నుంచి వృధాగా నీరుపారుతుండడంతో చేతికందివచ్చిన పంటను రైతులు వరికోత యంత్రాలతో వరిని కోస్తున్నప్పుడు సమయం సాధారణ వరిపైరు కోసేటప్పుడు ఎకరాకు సమయం గంటన్నర పడుతుంది. కానీ ఇలా పంటలపై నీరుపారుతున్నప్పుడు వరికోత కోసే సమయం నాలుగుగంటల సమయం పట్టి వరిపంట దిగుబడి ఎకరాకు 40 నుంచి 50 బస్తాలు వచ్చే దిగుబడి ప్రస్తుతం 15 నుంచి 20 బస్తాలు వస్తున్నాయని రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు ఉన్న తూము షట్టరు పనిచేయకపోవడంతోనే మాకు ఈ పరిస్థితి నెలకొందని రైతులు లబోదిబోమంటున్నారు. సంబంధిత అధికారులు అటువైపు కనె న్నెత్తికూడ చూడలేదనే గుస గుసలు వినిపిస్తున్నాయి. **ఇరిగేషన్ ఏఈ వివరణ:** ఇరిగేషన్ ఏఈ రఘురాంను శనివారం వివరణ కోరగా ఆయన ఈసమస్య నాదృష్టికి రాలేదని ఇప్పుడు మీ ద్వారా వచ్చిందని వెంటనే వెళ్లి ఆ సమస్యను త్వరగా పరిష్కారిస్తానన్నారు.



## నూతన సిఎస్ఐ చర్చి ప్రతిష్ట వేడుకలు..

**: హాజరుకానున్న బిషప్ ఐజక్ వరప్రసాద్..**



**పెద్దకడబూరు, మే 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరులో దాదాపు 5 కోట్లతో నిర్మించిన నూతన సిఎస్ఐ చర్చి ప్రతిష్ట వేడుకలు ఈనెల 4, 5 , 6 తేదీల్లో వైభవంగా జరగనున్నాయి ఇందుకు సంబంధించి చర్చి పాస్టర్ ముత్తు మనోహర్ బాబు ఆధ్వర్యంలో సంఘ పెద్దలు ,మేటి పెద్దలు, యూత్ సభ్యులు చర్చి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు నూతన చర్చిని బిషప్ రాయలసీమ అధ్యక్ష మండలి పీఠాధిపతులు రైట్ రెవరెండ్ ఐజాక్ వరప్రసాద్ చేతులు మీదుగా ప్రారంభిస్తున్నట్లు చర్చి పాస్టర్ ముత్తు మనోహర్ బాబు విలేకరులకు తెలిపారు నాలుగవ తేదీ సాయంత్రం నుండి ఆలయ ప్రతిష్ట వేడుకలు ప్రారంభమవుతాయని ఐదవ తేదీ ఆలయ ప్రతిష్ట జరుగుతుందని అనంతరము ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆరవ తేదీ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సమీపంలో ఉన్న సబ్ స్టేషన్ దగ్గర నాలుగు ఎకరాల్లో ప్రతిష్ట వేడుకలకు వచ్చిన భక్తులకు విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వేడుకలు విజయవంతంగా జరిగేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు వేడుకల సందర్భంగా కాలనీలో పండగ వాతావరణం నెలకొంది యోబు చరిత్ర నాటికను కూడా ప్రదర్శిస్తున్నారు వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు భద్రత కల్పించాలని సంఘ పెద్దలు ఎస్సై మారుతిని కోరారు చర్చి ప్రతిష్ట వేడుకలకు పలువురు ప్రజాప్రతినిధులను అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులను ఆహ్వానించారు.

## పెంచలకోన లక్ష్మినరసింహ స్వామివారికి పట్టువస్త్రలు సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు, మే 2, ప్రభాతవార్త :** శ్రీ పోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహస్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని శ్రీశైలదేవస్థానం తరుపున శ్రీలక్ష్మి నరసింహ స్వామివారికి, ఆదిలక్ష్మి అమ్మవారికి శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, సభ్యులు పట్టువస్త్రలను సమర్పించారు. ఈ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 27 నుండి మే 03 తేది వరకు ఆ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సమర్పణలో శ్రీశైలదేవస్థానం ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు, వేదపండింతులు, తదితర సిబ్బంది పాల్గోన్నారు.

## అన్ని అనుమతులు తప్పనిసరి



**ఎమ్మిగనూరు, మే 2, ప్రభాతవార్త :** శ్రీ శివ శంకర్ ఫెర్టిలైజర్స్ నందు బయో స్టిములెంట్ మందులు విలువ రూ 4,41,823 అమ్మకాలు నిలుపుదలను వ్యవసాయ అధికారి చేశారు. శనివారం ఎమ్మిగనూరు లో ఉన్న శివశంకర్ ఫెర్టిలైజర్స్లో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణంలో తనిఖీలు చేశారు, ప్రతి డీల్లరు కచ్చితంగా బయో స్టిములెంట్ అన్నీ కూడా ఫామ్ ఏ2 ఆతరైజేషన్ లెటర్ కమిషనర్ నుండి వచ్చినవి మాత్రమే రైతులకు విక్రయించాలి అటువంటి ఏమి లేకుండా రైతులకు విక్రయించడానికి వీల్లేదు, హైకోర్టు ఆదేశాల ప్రకారం మరియు అగ్రికల్చర్ కమిషన్ ఆదేశం ప్రకారం ప్రతి బయో స్టిములెంట్ కంపెనీ ఫామ్ ఏ2 లో ఆథరైషన్ తీసుకోవాలి అలా తీసుకున్న తర్వాత ప్రతి డీల్లర్ కూడా ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారం ఫెర్టిలైజర్ లైసెన్సులో ఫాం ఓ ఇంక్లూడ్ చేసుకున్న తర్వాత మాత్రమే రైతులకు విక్రయించాలి మండలంలో ప్రతి డీల్లర్ దగ్గర ఉన్న బయోస్టిములెంట్ అమ్మకాలు నిలుపుదల చేశామని , అందులో భాగంగా శివశంకర్ ఫెర్టిలైజర్స్ బయోమందులు మొత్తం విలువ రూ 4,41,823/ అమ్మకాలు నిలుపుదల చేయడమైనది. ఎమ్మిగనూరు మండలంలోని ప్రతి డీలర్ కూడా కచ్చితంగా ఇటువంటి కమిషనర్ ఇచ్చినటువంటి ఆథరైజేషన్ ఉంటేనే అమ్మకాలు చేయండి లేదంటే డీలర్లు అందరూ తక్షణమే అమ్మకాలు నిలుపుదల చేయాలనీ డీలర్లను హెచ్చరించారు.

## భానుముక్కలలో ఘనంగా సిఎస్ఐ వార్షికోత్సవ మహోత్సవం

**– సిఎస్ఐ నంద్యాల డయాసిస్ బిషప్ రెవ.సంతోష్ ప్రసన్నరావుకు ఘనస్వాగతం**



**పాములపాడు, మే 2, ప్రభాతవార్తః** పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో సిఎస్ఐ చర్చి మూడవ వార్షికోత ్సవ మహోత్సవం పాములపాడు పాస్టేట్ చైర్మన్ మోహన్‌రాజ్ గాంధీ, సిఎస్ఐ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఎస్ఐ నంద్యాల డయాసిస్ బిషప్ రెవ.సంతోష్ ప్రసన్నరావుకు, చర్చి నిర్మాణానికి సహరించిన దాతలు బి వెంకటేశ్వర్‌రావు, సి రంగస్వామిలు హాజరయ్యారు. వీరికి సిఎస్ఐ సంఘం, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. భజన బృందం, బ్యాండ్‌మేళాలు, నృత్యాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా బిషప్ రెవ.సంతోష్‌ప్రసన్నరావు వార్షికోత ్సవ మహోత్సవాన్ని ఉద్దేశించి సందేశాన్ని అందించారు. చర్చి ఆలయాలను పవిత్రంగా ఎలా ఉంచుకుంటామో ఎలాంటి తప్పులు చేయకుండా మన హృదయాన్ని కూడ పవిత్రంగా ఉంచుకున్నట్లయితే ఏసుక్రీస్తు మీలో నివసిస్తారన్నారు. తన్ను తాను హెచ్చించుకున్న వారు తగ్గించబడతారని తగ్గించుకునే వారు హెచ్చింపబడతారని బైబిల్ గ్రంథం చెబుతుందన్నారు. ఇతరులను ప్రేమించడం, ఇతరుల తప్పిదాలను క్షమించడం పాటించినట్లయితే ఏసుక్రీస్తును అనుసరించి జీవించినట్ల అవుతుందన్నారు. ఒకరినొకరు ప్రేమించుకొని ఒకరికొకరు సహాయపడి జీవించినప్పుడు ఆ సంఘం, గ్రామం ఐక్యంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం బిషప్‌ను దాతలు వెంకటేశ్వర్‌రావు, రంగస్వామిలను సంఘపెద్దలు దుష్‌శాలువలతో సన్మానించారు. సంఘ యూత్ కూడ వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో డయాసిస్ మెంబర్స్, పాస్టర్‌లు యోహన్, గాబ్రియేలు, వివిధ గ్రామాల ప్రజలు భానుముక్కల సంఘస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడ్డివాములు దగ్ధం



**మహానంది, మే 2, ప్రభాతవార్తః** మహానంది మండల పరిధిలోని మసీదుపురం గ్రామంలో మూడు గడ్డివాములు దగ్ధమయినట్లు గ్రామసు ్థలు తెలిపారు. శనివారం గ్రామానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి, లక్ష్మికాంతరెడ్డిలు పశువుల కోసం ఏర్పాటు చేసుకున్న పశుగ్రాసం కాలిబూడిదైనట్లు తెలిపారు. రైతులకు దాదాపు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలుసో ్తంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. విఆర్ఓ నరసింహా సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద విషయాన్ని నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. బాధితులను ప్రభుత్వం అదుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ మౌలిశ్వర్‌రెడ్డి కోరారు.

# సారా తయారి మానండి.. కాలనీ అభివృద్ధికి సహాకరించండి

– రూ.45 లక్షలతో అభివృద్ధి పనులు



**నందికొట్కూరు, మే 2, ప్రభాతవార్త:** సారా తయారి మానండి..మీ కాలనీ అభివృద్ధికి సహాకరించండి, రూ. 45 లక్షలతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, పట్టణ మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి, ఎస్సై చంద్రశేఖర్, మెప్మా అధికారులు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలకు మేరకు వి.రాముడు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని నీలి షికారి పేటలో అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా అధికారులు మాట్లాడుతు నీలి షికారి వారి కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిత సమస్యలను తెలుసుకొని పరిష్కారించాలని ఆదేశించారని, మీరు సారా మానండి లక్షల రూపాయలు వెచ్చించి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు మంచినీరు, ఏ సమస్యలు ఉన్న పరిష్కారిస్తామని, వెంటనే సమస్యలు తెలుపండి, ఇంకా ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్ సెల్లో కాని సంక్షేమ పథకాలైన పింఛన్లు, రేషన్ కార్డు, వంటి సమస్యలు ఉంటే తెలపాలని, ప్రభుత్వం అందించే పథకాలతో మీరు మీకాలనీ అభివృద్ధి చెందాలని అధికారులు వారికి అవగాహాన కల్పించారు. ఎస్సై మాట్లాడుతు కాలనీలో చదువుకున్న వారు ఎవరైనా కానిస్టేబుల్, ఎస్సై రాత పరీక్షలకు కావలసిన మెటీరియల్ అంధిస్తామన్నారు. ప్రతి సోమవారం కాలనీలో మహిళలను గ్రూపులుగా చేసి పొదుపు సంఘాల ద్వారా ఋణాలు ఇప్పిస్తామని దీంతో మీరు చిరు వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా ఎదగ వచ్చని మెప్మా అదికారి తెలిపారు. ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి.రాముడు మాట్లాడుతు జిల్లా కలెక్టర్ షికారి కాలనీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి డిపార్ట్మెంట్ మీ కాలనీకి వచ్చి మీ సమస్యలు పరిష్కారించేలా చేస్తున్నారని కావున మీరు మంచిబాటలో పయనించి మీరు, మీ కాలనీ ఆదర్శవంతగా ఉండేలా చూచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై జఫరుల్లా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ప్రతి కూలీకి పని కల్పించాలి

– అడిషనల్ పీడీ మాధవిలత



**తుగ్గలి,మే 2,ప్రభాతవార్త:** ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ప్రతి కూలీకి పని కల్పించాలని అడిషనల్ పీడీ మాధవిలత అన్నారు. శనివారం మండల పరిధిలోని ముక్కెళ్ళ మారెళ్ళ, రాంపల్లి, చెన్నంపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అలాగే పండ్ల తోటలను ఏపిడీ లక్ష్మన్న, ఏపిఓ రామకృష్ణ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపిడీ మాట్లాడుతు ఉపాధి హామీ పథకంలో పనిచేసే శ్రామికులకు పూర్తిస్థాయిలో వేతనం అందాలంటే నిభంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆమె సూచించారు. క్షేత్రస్థాయిలో పనులు జరిగేటప్పుడు ప్రతి రోజు ఉదయం ఆరు గంటలకే మొదటి పోటో తీయాలని ఏపిడీ స్పష్టం చేశారు. మొదటి పోటోకు రెండవ పోటోకు మధ్య కనీసం నాలుగు గంటల సమయం ఉండాలని, ఆ తర్వాతే రెండవ పోటో తీయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఈ నిభంధనలు పాటించినప్పుడే శ్రామికులకు పూర్తి వేతనం లభిస్తుందన్నారు. కేవలం హాజరు మాత్రము కాకుండా చేసే పనిలో కూడా నాణ్యత ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. నిభంధనల ఉల్లంఘన జరిగితే వేతనాల్లో కోత పడే అవకాశం ఉన్నందున శ్రామికులకు అవగాహాన కల్పించి పనులు సజావుగా జరిగేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అవినీతి అక్రమలు జరిగినా సహించేది లేదని, నిధులు ధుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని ఏపిడీ హెచ్చరించారు. ఉపాధి నిధులను గ్రామాల అభివృద్ధికి తోడ్పడేలా వాడాలని కోరారు. రైతులు వ్యవసాయంతో పాటు పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టినప్పుడే రైతులకు ఆర్థిక స్వాలంభన చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజశేకర్, టీఏ లు రామకృష్ణ, చంద్రశేఖర్, పరిరప్ప, ఆంజనేయులు, జయరాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ అక్బర్, దేవేంద్ర, శంకరయ్య పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మీకులకు జీతాలు పెంచాలి.. బిజేపి

**పత్తికొండ, మే 2, ప్రభాతవార్త:** మండలంలో పని చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మీకులకు జీతాలు పెంచాలని బిజేపి నాయకులు డిమాండ్ చేశారు. శనవారం బిజేపి మండల అధ్యక్షుడు కరణం నరేష్, ఆధ్వర్యంలో డి.ఎల్.డి.వో. గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్నాయుడు మాట్లాడుతు గ్రామ పంచాయితీ కార్మీకులు చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారు చేసే పనికి ఇచ్చే వేతనాలు ఎందులోను సరిపోవని, పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని అలాగే పెండింగ్ బకాయిలు వంటి సమస్యలను పరిష్కారించి ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రతి నెల నిర్థిష్ట తేదీలలో జీతాలు చెల్లించే విధానం అమలు చేయాలని,అలాగే వారికి ఈపిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. బిజేపి నాయకులు భోసూరు బ్రహ్మయ్య,కిసాన్ మొర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, ఓబీసీ మొర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యాక్షుడు సీసీ రంగన్న, రాంపల్లి రంగయయ, రవీంద్ర, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, కర్ణ, చంద్ర, పంచాయితీ కార్మీకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి కాంపౌండు ఏర్పాటు చేయాలి

– మహిళా సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు

**పత్తికొండ,మే 2,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి కాంపౌండువాల్ లేక పోవడంతో రాత్రి పూట విధులు నిర్వహించే నర్సులు, సిబ్బంది, చికిత్సల కోసం వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పగలు అయితే కుక్కలు, పశువులు ఆసుపత్రిలోకి వస్తాయని, రాత్రి అయిదంటే మందులు బాబులు అక్కడ తిష్టవేసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోవడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు. దీనిపై ఆసుపత్రి ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పందించి వెంటనే ఆసుపత్రికి రక్షణ గోడ ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

## మిషన్ వాత్సల్యతో ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఓ భరోసా

**: జిల్లాలో 550 మందికి బడ్జెట్ మంజూరు : జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని**



**నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:** తల్లిదండ్రులను కోల్పోయిన లేదా ధీర్ఘకాలిక వ్యాధులతో భాధపడుతున్న ఆర్థికంగా వెనుబడిన భాధిత తల్లి దండ్రుల,పిల్లల అంగవైకల్యంతో భాధ పడుతున్న నిరుపేద పిల్లలకు మిషన్ వాత్సల్య స్పాన్స్ర్‌షిప్ పథకం ఓ భరోసా అని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని తెలిపారు. శనివారం పట్టణం లోని ఐసిడియస్ కార్యాలయం ఆవరణంలో బాలబాలికలతో మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిప్ పథకానికి ఎంపికైన బాల బాలికలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి పథకంపై అవగాహాన కల్పించారు. ఆమె మాట్లాడుతు విద్య, వైద్యపరంగా లబ్దిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మంచి స్థాయికి ఎదగాలనిఆమె కోరారు. మిషన్ వాత్సల్య స్పాన్సర్షిప్ ప్రదాన ఉద్దేశ్యం పిల్లల భవిషత్తును తీర్చిదిద్దడమేనన్నారు. మొదటగా తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద అనాధ పిల్లలకు, తరువాత క్యాన్సర్, హెచ్ఐవి, అంగవైకల్యం ఉన్న పిల్లలు ఈ పథకానికి అర్హులని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళా పోలీసులు కలిసి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 550 మంది లబ్దిదారులకు ప్రభుత్వం బడ్జెట్ మంజూరు చేసిందన్నారు. అర్హులైన లబ్దిదారులకు ప్రతి నెల రూ.4 వేలు చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేస్తుందన్నారు. నందికొట్కూరు మండలంలో 13,పగిడ్యాల మండలంలో 8మంది లబ్దిదారులకు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. సంరక్షణ అధికారి దర్గయ్య, ఐసిడియస్ సూపర్వైజర్ పావని, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెంచుగూడెంలో మౌలిక వసతులు కల్పించండి



**కొత్తపల్లి, మే 2, ప్రభాతవార్త:** చెంచుగూడాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబరు లింగాల నాగరాజు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కొత్తపల్లి మండల కేంద్రంలోని వున్న చెంచుగూడెంను తనిఖీచేసిన అనంతరం వారు మాట్లాడుతూ చెంచుగూడెంలో దాదాపు 24 మందికి ప్రధానమంత్రి స్కీం కింద గృహాలు మంజూరయితే వాటిలో కొంత మంది ఇల్లు నిర్మాణ దశలోనే ఉన్నాయని అదేవిధంగా చెంచుగూడెంలో 38 మంది చేపల జాలర్లుగా ఉన్నారని వారికి ఐటీడీఏ ఆధ్వర్యంలో వలలు, మరబోట్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. గూడెం నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణం కూడ చేపట్టేవిధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు. గూడెంలో కొంతమందికి 98శాతం సదరం సర్టిఫికెట్లు ఉన్నా పెన్షన్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లులేని నిరుపేదల చాలమంది ఉన్నారని వారికి కూడ ఇల్లు మంజూరయ్యేవిధంగా ఎమ్మెల్యే దృష్టికి, జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తొందరలో చెంచుగూడెంలకు ఐటీడీఏ అధికారులు వచ్చేవిధంగా చుస్తామని ఆయన హామి ఇచ్చారు.

## కార్యకర్త కుటుంబాలనికి అండగా ఉంటాం



**నంద్యాల, మే 2, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో పెల్లి సంబరాల్లో గుండె పోటుతో మృతి చెందిన కార్యకర్త కుటంబానికి అండగా ఉంటామని నంద్యాల మిజ యంయల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో వైసిపి కుటుంబ సభ్యులు ప్రదీప్ గత నెల 29వ తేదినపెళ్ల వేడుకల్లో నృత్యము చేస్తు కుప్పకూలి అక్కడే మీతి చెందాడు. ఈవిషయము తెలుసుకున్న మాజీ యంయల్ఏ శిల్పారవి శనివారము గ్రామానికి చేరుకుని ప్రదీప్కుటుంబానిక అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రాతకోటలో పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభించిన గ్రంథాయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 2,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో శనివారం పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని పగిడ్యాల గ్రంథాలయ శాఖ అధికారిణి కె.మద్దమ్మ ప్రారంభించారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ ఉత్తర్వుల మేరకు పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. గ్రామంలోని యువతీ,యువకులు నిరుద్యోగులు ప్రజలు పేపర్లు ద్వారా సమాచారం తెలుసుకోవడంతో పాటు పుస్త_కాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ కోరారు. పుస్త_క నిక్షిప్తకేంద్రం ఆర్గనైజర్ యం.లక్ష్మినారాయణ, గ్రామ పెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి

– పీఏసీఎస్ సింగల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి



**గడివేముల, మే 02, ప్రభాతవార్త;** యువకులు క్రీడల్లో రాణించాలని పీఏసీఎస్ సింగల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్పోర్ట్ ్స అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హ్యాండ్బాల్ మరియు కబడ్డీ క్రీడలు ఆరంభమయ్యాయి. ముఖ్య అతిథిగా దేశం సత్యనారాయణరెడ్డి పాల్గొని వేసి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఈనెల 31వ తేదీ వరకు ఉంటుందని ఎస్ఏ పీఈ ఎస్.మాబాషా, ఎస్ఏ పీఈ పి.భుజంగరావు తెలిపారు. శిక్షణా శిబిరంలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్కార్డు, ఫోటో, మొబైల్ నంబర్ను కోచ్ ఇన్చార్జి ఎస్.మాబాషా, పి.భుజంగరావులకు అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 9703677336 నంబర్ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ లింగన్న, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. దేశం నారాయణరెడ్డి

## ప్రమాదాల నివారణకే గుర్తించిన బ్లాక్‌లు



**నంద్యాల, మే 2, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమదాలు నియంత్రణకు మరియు ప్రయాణికుల భత్రను మెరుగు పరచేఉందుకు జిల్లా పోలీసు యంత్రాంగము కీలక చర్యలు పెట్టింది.ఇందులో బాగగం జిల్లా యస్పి అదేశాల మేరకు జిల్లాలో మొత్తం 29 ప్రమాదకర బ్లాక్స్పాట్లను గుర్తించారు. అందులోనంద్యాల పట్టణంలో 6 ముఖ్యమైన ప్రాంతాల్లో బ్లాక్స్పాట్‌లను సంబందిత అదికారులు గుర్తించారు ప్రమాదాలను తగ్గించేందుకు రానున్న రోజుల్లో పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. నందనఖయల చెరువు కట్ట సమీపములో ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డును వెడల్పు చేయడముతో పాటు మలుపులను సరి చేసి ప్రమదాలుజరుగకుండద చర్యలు తీసుకుంఉటారు. వచ్చే 30 రోజుల్లో స్పీడుబ్రేకర్లు సరైన సైన్ బోర్డులు కాజన్ బోర్డులు మరియు రోడ్డు సేఫ్టికి అవసరమైన ఇతర సూచికలను ఏర్పాటు చేయాలని అదికారులను అదేశించారు. ప్రమాదాకర మలుపులను మరియు జంక్షన్ వద్ద తగినంత వెలుతెరు లేక పోవడాన్ని గుర్తించి అక్కడ కొత్త ఇల్యూమినేషన్‌లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రోడ్డు గ్రేడియంట్ సరిగా లేని జంక్షన్‌ల వద్ద లోపాలను సరిదిద్దడము ద్వారా రాక పోకలను సులభతరము చేయనున్నారు. మిగిలిన బ్లాక్ స్పాట్‌లను కూడా త్వరలోనే క్షుణంగా పరిశీలించి రెండు రోజుల్లోగా సమగ్ర నివేదికను సిద్దంచేయనున్నారు. ఈ నివేదికను సంబందిత విబాగాలకు సమర్పించి తక్షణమే పనులు ప్రారంబించేందుకు జిల్లా యంత్రాంగము సిద్దమైంది.నంద్యాల జిల్లాను రోడ్డు ప్రమాద రమిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అదికారులు స్పష్టం చేశారు.

## మే డే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడుదాం..!



**హొళగుంద, మే 02, ప్రభాతవార్త;** మే డే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడుదామని సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు నాగరాజు, వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలకేంద్రమైన హొళగుందలో మేడే సందర్భంగా మూడు చోట్ల సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ కార్యాలయం వద్ద నాగరాజు, సమ్మతగేరి గ్రామంలో వెంకటేష్, బస్టాండులో హమాలీ నాగరాజులు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కార్మికవర్గం బానిసత్వానికి వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కోసం 140 సంవత్సరాల క్రితం కార్మికవర్గం బలిదానాలతో 8 గంటల పనివిధానాన్ని సాధించుకుందన్నారు. 1927లో బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి ట్రేడ్ యూనియన్ హక్కులు సాధించుకున్నారని తెలిపారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గాన్ని బలి పశువులుగా మార్చి కార్మిక చట్టాలు రద్దు చేసి బానిసయుగంలోకి నెట్టివేయాలని, కీలు బొమ్మలుగా మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కార్మికుల హక్కుల సాధనకై ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీలు దేవన్న, స్సనముక్కయ్య, సలీమ్, గురుపద, అబ్దుల్, ఈరన్న, సిమెంట్ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

– మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు



**దేవనకొండ, మే 02, ప్రభాతవార్త;** టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన గొల్ల చిన్నవెంకప్ప కుమార్తె వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలు, నాయకులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. వివాహ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు.

## పట్టాదారు పాసుబుక్కుల పంపిణి



**మహానంది, మే 2, ప్రభాతవార్త:** మహానంది మండలం బొల్లవరం గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు బుక్కులు పంపిణి చేశారు. శనివారం మహానంది రీ సర్వే డిప్యూటి తహాశీల్దార్ కామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భూ హక్కుల భద్రతే లక్ష్యంగా ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో 936 పట్టాదారు పాసుబుక్కులు మంజూరు కాగ 700 పుస్తకాలు రైతులకు పంపిణి చేశామన్నారు. మిగిలినవి ఆదివారం ఉదయం పంపిణి చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ సరిత, సీనియర్ అసిస్టెంట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, విఆర్వోలు మాధవ, జేజీ బాబు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సాయిపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

– వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు గురునాథ్‌రెడ్డి



**ఆదోనిరీగల్, మే 02, ప్రభాతవార్త;** బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే పార్థసారథి అనవసరంగా వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆయన తనయుడు యువ నాయకులు మనోజ రెడ్డిపై అసత్య ప్రచారాలుచేస్తే ఊరుకోబో మని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు గురునాథ్‌రెడ్డి, ఆదోని పట్టణాధ్యక్షులు బి.దేవా, మున్సిపల్ మాజీ చైర్మన్ దేవదాసు అన్నారు. శనివారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. అవినీతి పరులు ఎవరో ఆదోని నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. రూ.50 లక్షలు డిమాండ్ చేసి, రూ.10 లక్షలు ఎవరు తీసుకున్నారో ప్రజలకు తెలుసు అని చెప్పారు. ఆధార్‌కార్డు మార్పులు ేఏసి పొలాన్ని ఎవరూ రిజిస్టర్ చేశారో మీకు తెలియదా అని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే పార్థసారథి తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆయన తనయుడు మనోజ్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడన్నారు. ఆదోని అభివృద్ధికి మీరు ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని, మీ గురించి ఆదోని ప్రాంత ప్రజలకు బాగా తెలుసని చెప్పారు. వాస్తవాలు తెలియకుండా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటమి తప్పదని చెప్పారు. ఇకనైనా ఎమ్మెల్యే పార్థసారథి డైవర్ట్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదరి ్శగాజుల నాగరాజు, మల్లెల తాయన్న, కార్యదర్శి ఈరన్న, బాబా, దానం రామంజి, రామకృష్ణ, మణి, చిన్న, భీరప్ప, మహాదేవ్, రాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**ఆదోనిరీగల్, మే 02, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని విజయనగర్ కాలనీ 5వ వార్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం ఏర్పాటు చేశారు. దీంతో కాలనీవాసులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో విద్యుత్ సమస్యలు ఉండేవని, సమస్యను 5వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి అమర్‌ప్రకాష్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఒక వారం రోజుల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన విద్యుత్‌శాఖ సిబ్బందికి తెలియజేసి ఏర్పాటు చేయించారన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేసిన ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, కాంట్రాక్టర్ రంగస్వామి, 5వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి అమర్‌ప్రకాష్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## త్వరలో రైతులకు నూతన పాసు పుస్తకాలు



**మంత్రాలయం, మే 02, ప్రభాతవార్త;** మండలంలోని 52-బసాపురం మజారా గ్రామమైన దిబ్బనదొడ్డి గ్రామ రైతులకు త్వరలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి తెలిపారు. శనివారం గ్రామంలోని రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ గ్రామంలోని రైతుల భూములన్నీ రీ సర్వే పూర్తి కావడంతో ప్రభుత్వం గెజిట్ జారీ చేసిందన్నారు.గ్రామంలో ఉన్న సుమారు 259 మంది రైతులకు చెందిన 1323 ఎకరాల భూములను రీ సర్వే చేశామన్నారు. రైతులకు పేర్లు, భూముల విస్తీర్ణం, ఖాతా నంబర్‌లు తదితర సమస్యలపై ఏవైనా అనుమానాలు ఉంటే వీఆర్వోను సంప్రదించి సరి చేసుకోవాలన్నారు. రైతులకు తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. మండల సర్వేయర్ అశోక్, వీఆర్వో మల్లికార్జున, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రతా నియమాల గురించి తెలుసుకోవాలి

– మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు



**మంత్రాలయం, మే 02, ప్రభాతవార్త;** వాహనదారులు, ప్రజలు రోడ్డు భద్రతా నియమాల గురించి తెలుసుకోవాలని మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు సూచించారు. శనివారం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో రోడ్డుభద్రతా, సైబర్ క్రైమ్స్, ఐవీఆర్ఎస్ కాల్స్, పోలీసుల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మోటార్‌సైకిల్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్టు ధరించాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలకు స్పందించవచ్చు న్నారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తారని, పోలీసుల సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్యవివాహలను అరికట్టవలిసిన బాధ్యత అందరిది

– ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర




**పగిడ్యాల, మే 2,ప్రభాతవార్త :** బాల్యవివాహలను అరికట్టవలిసిన బాద్యత అందరిపై ఎంతైనావుందనీ ముచ్చుమర్రి ఎస్ఐ ఎన్.నరేంద్ర అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో శనివారం మహిళలు అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండకముందే వివాహం చేస్తున్న సంఘటలను చూస్తున్నామనీ, కావున 18యేళ్లనిండనివారిపట్ల ప్రత్యక దృష్టిసారించి వారిలో అవగాహనకల్పించాలన్నారు. అమ్మాయిల వెంటపడి ప్రేమిస్తున్నామనీ, పెళ్లిచేసుకుంటాననీ లేకుంటే భయపించి వేధించడం జరుగుతున్నాయనీ, వారి వెంటపడినప్పుడు వారిని మందలించడంలేకపోతే తమ దృష్టికితేవాలన్నారు. గ్రామాల్లో మీరు తిరుగుతుంటారు కావున చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేయాలన్నారు. ముచ్చుమర్రిలో చిన్న అమ్మాయిపైన అత్యాచారం చేస్తున్న విషయం కూడా బాలురకు తెలియకపోవడం అత్యారారం చేసి అమ్మాయిని చంపేయడం ఎంతో విచారకరమన్నారు. ఈ లాంటివి జరకుండా చూడవలిసిన బాద్యత సమాజంలో ఉన్నవారందరికీ వుందన్నారు. సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు ,ఘోరాలు, బాలికలపై లైగికవేదింపులుజరకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు తమకు సహకరించాలన్నారు. మహిళల రక్షణ కోసం శక్తియాప్ వుందనీ అందరు యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అల్లరి చేస్తున్న నేపథ్యంలో తెలియకుండా సెల్‌ఫోన్‌లో వీడియో తీసి తమకు పంపితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మీ పేరు బయటకు రాకుండా గోప్యంగా వుంచుతామనీ, మీరు భయపడవలసిన అవసరంలేదన్నారు. ప్రాతకోటలో స్కూల్ సమీపంలో అల్లరి మూకలు తిరుగుతూ పిల్లలను ఆందోళనకు గురిచేస్తున్నారనీ, ఒక అమ్మాయి చనిపోవడం జరిగిందనీ, అదేవిధంగా పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్‌లో ఉదయం సాయంత్రం మోటర్‌బైకుల మీద ఆకతాయిలు తిరుగు అమ్మాయి వెంటపడుతున్నారు. కావున పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ గతంలో చెప్పామనీ మీరు వారిపట్ల ప్రత్యేక దృష్టిసారించాలనీ ఎస్ఐ దృష్టికి తెచ్చారు. తప్పనిసరిగా వారిపట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామనీ ఏదైన సమస్య వుంటే తమకు ఫోన్ ద్వారా వీడియోతీసి వాట్సాప్‌లో పంపితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామనీ ఎస్ఐ ఎన్.నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంఓ పగిడ్యాల, నెహ్రూనగర్, ప్రాతకోట, ముచ్చుమర్రి, బీరవోలు, సంకిరేణిపల్లె, ఆంజనేయనగర్ గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిలిండర్ ధర పెంచడంతో రోడ్డున పడుతున్న చిరువ్యాపారులు

**గోనెగండ్ల, మే 2, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్‌లను ఒక్కసారిగా వెయ్యిరుపాయలు పెంచడంతో చిరువా ్యపారులు రోడ్డున పడాల్సి వస్తుందని ఏఐటీయూసీ తాలుకా సహాక కార్యదర్శి గణేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం నందు చిరువ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా చిరువ్యాపారుల జీవితాలు అతలాకుతలమయ్యాయని అన్నారు. గోనెగండ్ల మండలంలో రోడ్డు పక్కన టీ కోట్లు, బజ్జి వ్యాపారం, టిఫాన్ సెంటర్, గోబి, చికెన్ పకడో వ్యాపారులు దాదాపు 500 కుటుంబాలు ఉన్నాయని సిలిండర్ ధర పెరగడంతో వ్యాపార నిర్వహన భారమై ఉపాధి కోల్పోయే స్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వం స ్పందించి పెంచిన వ్యాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరేష్, బషీర్, ఖలీల్, రమేష్, నల్లారెడ్డి, హుస్సేన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో జడ్పి పాఠశాల విద్యార్థుల సత్తా




**ప్యాపిలి, మే 2, ప్రభాతవార్త :** మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. పాఠశాలకు చెంది నరాగనిత్య అనే విద్యార్థిని 587 మార్కులతో జిల్లాలో ఏడవ ర్యాంకు, మండలంలో టాపర్ గా, డోన్ డివిజన్ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచారు. పాఠశాల స్థాయిలో రెండవ స్థానంలో మనీషా 576 మార్కులు, మూడవ స్థానంలో గీతాలహరి 567 మార్కులు,558 మార్కులు సాధించిన హర్షవర్ధన్ లకు శనివారం అభినందన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ఫలితాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యలో కూడ విద్యార్థులు ప్రతిభను చాటి ఉన్నత స్థానాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజ నేయులు, మద్దిలేటి, సునీల్, ప్రతాప్ రెడ్డి, సాలయ్య, మద్దిలేటి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ మహేంద్ర, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

04 page 3_04 page 3.qxd 02-05-2026 PM 10:30 Page 1



# నేరరహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**: మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొండి**

**నంద్యాల మే 2,ప్రభాతవార్తప్రతినిధి :**

నేఊరరహిత సమాజము కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ కోరారు. శనివారము పాణ్యం చెంచుకాలనీలో నవోదయం కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా యస్‌స్ సునీల్ షేరాన్ హాజరు అయ్యారు.అక్కడ కాలనీలో అన్ని వీదులన్నీ యస్‌పి క్షుణంగా పరిశీలించారు. అన్ని వీదులోల్ల నడుచుకుంటూ వారితో మమేకమై మాట్లాడారు. అనంతరము ఏర్పాటు చేసిన సమావేశములో యస్‌పి మాట్లాడుతూ మీ బంగారు భవిష్యత్తు కోసం మంచి బాటు వేసుకోవాలని సూచించారు. ఏపి రాష్ట్ర ప్రభుత్వం నాటు సారాయా నిర్మూలన లక్ష్యోంగా అత్యంత ప్రతిస్టాత్మకంగా చేపట్టిన నవోదయ కార్యక్రమము అందరూ బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గ్రామస్తులతో సన్నిహిత్యాన్ని పెంపొందించడము మరియు పలు సామాజిక అంశాలపైఅవగాహణ కల్పించడమే ఈకార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని యస్‌పి చెప్పారు. నాటుసారాయి



తయారీ రవాణా విక్రయం వల్ల చట్టపరమైన ఇబ్బందులను వాటికి అలవిటు పడటము వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు నాటు సారా నిర్మూలించేందుకు పూర్తిగా సహకరించాలని ప్రత్యామ్నాయ ఉపాది మార్గాల వైపు మల్లాలని సూచించారు. అక్రమ మద్యం మారద ద్రవ్యాల వినియోగము వల్ల కుటుంబాలు చిన్నాబిన్నము అవుతాయని భవిష్యత్తు అందకారముగా మారుతుందని కాబట్టి ముక్యంగా యువత వాటికి దూరంగా ఉండి వారి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపు నిచ్చారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ చిన్న వయస్సులో పెళ్లి చేసుకోవడము చట్ట రీత్య నేరమని తెలియజేస్తు అడపిల్లలను ఉతన్నత చదవులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరబేఉ మహిళలభద్ర వారి ఉపాది కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిఒనిఒ ఉపయోగించుకొని భవిషత్తులో ఉన్నతంగా జీవించాలని కోరారు. ప్రస్తుమత సమాజములో సైబరు నేరాలు జరుగుతున్న సందర్భంలో వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు మీ వ్యక్తిగత సమాచారము వివరాలు పంచుకోవద్దరి సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారు సూచించిన ప్రతి ఒక్కరు రోడ్డు భద్ర ట్రాపిక్ నింబదనలు పాటించి సురక్షితముగా మీ గమ్యాలు చేరుకోవాలని తెలియ జేవారు. సమాజములో మార్పురావాలంటే అది ప్రజల బాగస్వామ్యంతోనే సాద్యమవుతుంది కిబట్టి ఈ నవోదయం కార్యక్రమం ద్వారా మీలో మార్పు వచ్చి నేరరహిత సమాజాన్ని నిర్మించడము కోసం మీ వంతు సహకారము అందించాలని యస్‌పి విజ్ఞప్తి చేశారు.

# సిద్దాపురం గ్రామంలో నవోదయం పునరవాసం పై ప్రజలకు అవగాహన

**: ఎక్సైజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారా నిర్మూలన పై ప్రతిజ్ఞ**

**: పట్టణంలో కార్డెన్ సెర్చ్ విజయవంతం**

**ఆత్మకూరు, మే2, ప్రభాతవార్త;**

గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజలు చట్టాలపై అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి ఎక్సైజ్ సీఐ ఇరిగేల రామ్మోహన్ రెడ్డి ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక, ఎస్సై వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో నవోదయం పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించి గ్రామ ప్రజలతో సారాయి నిర్మూలన రహితంగా తీర్చిదిద్దే విధంగా ప్రతిజ్ఞ చేయించారు ముందుగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాలతో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు అనుమానిత ఇళ్లలో సోదాలు నిర్వహించి పట్టణంలో 30 క్వార్టర్ బాటిల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు అనంతరం సిద్దాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన నవోదయం కార్యక్రమంలో భాగంగా అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించుకొని నేరాలకు పాల్పడకుండా అక్రమ వ్యాపారాలకు తావు లేకుండా చూసుకోవాలని వివరించారు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చట్టాలు అమలు చేయక తప్పదని ఘాటుగా హెచ్చరించారు ముఖ్యంగా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సెల్ ఫోన్ లో వచ్చే తప్పుడు మెసేజ్ లకు రిప్లై ఇస్తే తమ ఖాతాలు ఖాళీగా ఉండడం తప్పదని వివరించారు యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రత, నాటు సారా నిర్మూలన, నవోదయంలో భాగంగా పునరవస కేంద్రాలు ఏర్పాటుతోపాటు గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న తగాదాలకు ఘర్షణలు పడకుండా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకునే విధంగా పోలీసులను ఆశ్రయించాలని తెలియజేశారు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి భద్రతలపై కట్టుదిట్టంగా పోలీసులు పని చేస్తున్నారని వివరించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల సంతృప్తిస్థాయి పెంచుదాం

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 2, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తిస్థాయిని పెంచుదామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నూతనంగా నియమితులైన నోడల్ అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 52 వార్డులకు నియమించిన నోడల్ అధికారులే అయా వార్డుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. స్వర్ణవార్డు కార్యలయాల కార్యకలాపాలు వార్డుల అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతినోడల్ అధికారి తమవార్డులో పర్యటిస్తు వీధి దీపాలు, పారిశుద్ధ్య, తాగునీటి సరఫరా వంటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని అదేశించారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం, సంతృప్తిస్థాయి మరింత పెరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ఇంచార్జీ సిటి ప్లానర్ పై వెంకటరమణ, ఇంచార్జీ మేనేజర్ జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపిస్తే చర్యలు - ఈవో



**మహానంది, మే 2, ప్రభాతవార్త:**

పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని ఈవో శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మహానంది దేవస్థానంలో జరుగుతున్న కోనేరు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత లోపించకూడదని తెలిపారు. గతంలో నిర్మించిన కోనేటి నుండి నీరు బయటకు వెళ్లడంలో నిర్మాణ లోపం ఉందని వాటిని కూడ సరిచేస్తామన్నారు. ఆయన వెంట ఏఈవో మధు, సూపరింటెండెంట్ నీలకంటేశ్వర్‌రాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, మనోజ్ తదితరులు ఉన్నారు.

# అదృశ్యమైన వ్యక్తి హతమయ్యాడు

**: ముద్దాయి అరెస్టు**

**ఆలూరు,మే2, ప్రభాతవార్త:** అదృశ్యమైన వ్యక్తి జాఫ్రుల్లా హతమైన సంఘటన నియోజకవర్గం పరిధిలోని హోళగుంద మండలంలో చోటు చేసుకున్న సంఘటన వెలుగు చూసింది.శనివారం ఆలూరు పోలీస్ స్టేషన్ నందు పత్తికొండ డిఎస్పి బి.వెంకట రామయ్య,ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి హత్యకు పాల్పడ్డ ముద్దాయిలను మీడియా ఎదుట ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు.హోళగుందకు చెందిన జాఫ్రుల్లా గత నెల 21వ తేదీ నుండి కనిపించడం లేదని తల్లి ప్యారిబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హోళగుంద పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 24/2026 మ్యాన్ మిస్సింగ్ కింద కేసు నమోదు చేశారు.తమదైన శైలిలో విచారణ చేపట్టిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా హోళగుంద గ్రామానికి చెందిన షారుక్ ఖాన్, అక్బర్ అలీ,ఆవేజ్,ఉమర్ అనే నలుగురు కలిసి బళ్లారికి చెందిన వసీం,ఖాజా మొహిద్దిన్, అఫ్జల్, ఇంతియాజ్ లు 07/04/2026 తేదీన బళ్లారి బైపాస్ నందు మహాదేవ్ డాబా వద్దకు జఫ్రూల్‌ను గన్ ఇస్తామని పిలిపించుకున్న రన్నారు.డబ్బు ఇతర కారణాలవల్ల జాఫ్రుల్లాను సేపర్స్ స్ప్రేను ముఖంపై కొట్టి,కాళ్లు,చేతులు కట్టేసి కరెంటు వైర్ తో గొంతుకు బిగించి చంపినట్లు తెలిపారు.దీనిపై సమగ్రంగా విచారించిన పోలీసులు ఆదోని బైపాస్ వై జంక్షన్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న షారుక్ ఖాన్ అక్బర్ అలీ,ఆవేజ్,ఊమర్లను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా నేరం చేసినట్లు వారు అంగీకరించారని డి.ఎస్.పి వెంకటరామయ్య,సీఐ రవి శంకర్ రెడ్డి చెప్పారు.వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన సెప్పర్ స్ప్రే, కరెంటు వైర్లు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో ఆలూరు,హోలగుంద ఎస్ఐలు,మన్మథ విజయ్, దిలీప్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాం : డీఎస్పీ భార్గవి

**- రచ్చుమర్రిలో కార్డన్ అండ్ సెర్చ్**

**మంత్రాలయం, మే 02, ప్రభాతవార్త;**

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి అన్నారు. ఆపరేషన్ వజ్ర పహార్‌లో భాగంగా శనివారం ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు, కోసిగి సీఐ మంజునాథ్, మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్, మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున్ తదితరులు పాల్గొని అనుమానితుల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానిత ప్రాంతాలు, అనుమానాస్పద దుకాణాలు, పంట పొలాల్లో గంజాయి సాగు, అక్రమ మద్యం, గుట్కా, నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్టుషాపులపై సోదాలు నిర్వహించారు. రౌడీ షీటర్ల ఇళ్లల్లో వీడియోగ్రఫీ పర్యవేక్షణలో తనిఖీలు చేసి వారిని విచారించారు. ఎలాంటి రికార్డులు లేని కొన్ని



బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ గ్రామ ప్రజలు, మహిళలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంట పొలాల్లో గంజాయి సాగు చేస్తున్న వారు స్వచ్ఛందంగా వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, అల్లర్లు, గొడవలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేసి గ్రామ బహిష్కరణ చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో మొత్తం 4 మంది సీఐలు, 4 మంది ఎస్ఐలు, 29 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జైలుకే : సీఐ వేణుగోపాల్

**- కప్పట్రాళ్లలో కార్డన్ అండ్ సెర్చ్**

**దేవనకొండ, మే 02, ప్రభాతవార్త;**

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జైలుకు తరలిస్తామని దేవనకొండ సీఐ వేణుగోపాల్ అన్నారు. ఆపరేషన్ వజ్ర పహార్‌లో భాగంగా శనివారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానితుల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానిత ప్రాంతాలు, అనుమానాస్పద దుకాణాలు, పంట పొలాల్లో గంజాయి సాగు, అక్రమ మద్యం, గుట్కా, నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్టుషాపులపై సోదాలు నిర్వహించారు. రౌడీ షీటర్ల ఇళ్లల్లో వీడియోగ్రఫీ పర్యవేక్షణలో తనిఖీలు చేసి వారిని విచారించారు. ఎలాంటి రికార్డులు లేని కొన్ని బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ



వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, మహిళలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంట పొలాల్లో గంజాయి సాగు చేస్తున్న వారు స్వచ్ఛందంగా వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, అల్లర్లు, గొడవలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేసి గ్రామ బహిష్కరణ చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని పది వాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. ఒక బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెప్పారు.

# ఫెయిల్అయిన 10వ తరగతి విద్యార్థులకు 20 రోజుల ప్రత్యేక తరగతులు

**20మందికిపైగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**నంద్యాల,మే 2,ప్రభాతవార్తప్రతినిధి :**

10వ తరగతి పరీక్షలో అనుతీర్ణులైన విద్యార్థుల కోసంరాబోవు 20 రోజుల పాటు ప్రత్యేక రెమిడియల్ తరగతులు నిర్వమించి వారందరూ ఉత్తీర్ణులయ్యేలా సమగ్ర చర్యలు చేట్టాని జిల్లా కలెక్టరు రాకుమారి విద్యాశాకాదికారికి అదేశాలు జారీ చేశారు. శనివారము సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి విద్యాశాఖ కమీషనరు తమీమ్ అన్సారియా ,ప్రిన్సుపల్ సెక్రటరీ కోన.శశీదర్ అద్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం రెమిడియల్ తరగతుల అమలుపై అన్ని జిల్లా కలెక్టరులతో జూమ్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టరు క్యాంపు కార్యాలయంల నుండి జూమ్ సమావేషములో కలెక్టరు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాఒ 10వ తరగతిలో ఫెయిల్ అయిన 3743



మంది విద్యార్తులపై ప్రత్యేక దృష్టి సారించి వారి విద్యా లోపాలను గుర్తించి ఉత్తమ విద్య బోదనఅందించాలని డిఈఓ జనార్ధనరెడ్డిని అదేశించారు. కనీసము 20 మంది విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి సంబందిత సబ్జెట్‌కు ఉపాద్యాయులతో తరగతులు నిర్వహించలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతము ఉత్తీర్ణ శాతము 84.73 గా ఉండగా ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణ శాతము 78.24గా నమోదు అయిందని తెలిపారు. ఈ శాతాన్ని వందశాతానికి పెంచే దిశగా కృషి చేయాలని విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం అదికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టరు అదేశించారు. అడ్మిషనల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 5 సంవత్సరాలు పూర్తిఅయ్యే ప్రతి చిన్నారిని తప్పని సరిగా మొదటి తరగతిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులుబయటకు వెళ్లకుండా ట్రాన్సిషన్ విదానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అదేవిదముగా 60మంది కిపైగా విద్యార్థులు ఉన్న ప్రాధమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా అబివృద్దిచేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోవు విద్యా సంవత్సరములో అడ్మిషన్‌లు మరియు రెడిమియల్ తరగతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ అదికారులను కలెక్టరు అదేశించారు.

# ఆకస్మిక తనిఖీ లోపం అడవులకే ఆరని శాపం..!?

**: జీవవైవిధ్యం కనుమరుగవుతున్న నల్లమ స్క్వాడ్**

**: సంవత్సరాలు గతించిన ఇన్చార్జి అధికారుల పరిపాలన**

**: వేసవికాలంలో భారీ అగ్ని ప్రమాదాలు**

**ఆత్మకూరు మే 2 ప్రభాతవార్త:**

నల్లమల్ల అడవి ప్రాంతంలో నాగార్జునసాగర్ శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యంలో ఆకస్మిక తనిఖీలు లేక అడవుల కే శాపంగా మారిందని చెప్పవచ్చు ఎన్ ఎస్ టి ఆర్ పరిధిలో నెలకొన్న సమస్యలు ఎఫ్ డి పి టి కి స్వాగతం పలుకుతున్నాయా ఇంచార్జిల పరిపాలన సంవత్సరాలు గతించిన అటవీ శాఖలో ఎందుకు భర్తీ చేయడం లేదు జీవవైవిధ్యం, పర్యావరణం, పెద్దపులలో సంరక్షణ, వేసవికాలంలో భారీ అగ్ని ప్రమాదాలలో అడవులకు పెనుముప్పుగా మారిందా...! లేక అంతరించిపోతున్న సీతాకోక చిలకల సంరక్షణపై అటవీశాఖ దృష్టి సాధిస్తుంద ఒకప్పుడు పక్షులకు వన్యప్రాణుల సంరక్షణ కు నిలయంగా మారిందని చెప్పవచ్చు ప్రస్తుతం నల్లమల లో అటవీశాఖ అధికారుల పనితీరు ఎలా ఉంది స్క్వాడ్ అధికారి లేకపోవడంతో మనం నష్టపోతున్న అడవుల సంరక్షణ పై పూర్తి వివరాలు తెలుసుకుందాం.. ఆత్మకూరు, మార్కాపురం, నంద్యాల,గిద్దలూరు పరిధికి గాను ఒక స్క్వాడ్ డివిజన్ దానికి ఒక డి ఎఫ్ ఓ స్థాయి అదికారి వుండాలి, రెగ్యులర్ డీఎఫ్ఓ పోస్ట్ లేక కేవలం ఇంచార్జీ పైనే సాగుతోంది ఇది ఎఫ్ డి, పిటి నంద్యాల సర్కిల్ పరిధిలో వుంటుంది. వారి ఆదేశాల ప్రకారం డ్యూటీ వుంటుంది. చివరికి రేంజ్ కూడా ఇంచార్జీ పైనే నడుస్తోంది. సరైన సమయంలో సరైన నిర్ణయం, రెగ్యులర్ తనిఖీలు లేకనే అభయారణ్యం లో జరిగే అభివృద్ధి పనుల తనిఖీ, పెద్దపులుల, వన్యప్రాణి మృత్యువాత తదితర అంశాలపై అవగాహన వున్న అధికారులు రెగ్యులర్ గా వుంటే సర్కిల్ కు అన్ని డివిజన్ల కు సరియైన న్యాయం జరుగుతుందని తద్వారా వన్యప్రాణి సంరక్షణ, తనిఖీ, ఆకస్మిక పర్యవేక్షణ లేక పోవడం, వేసవి కాలంలో ఫైర్ పాయింట్ లను కంట్రోల్ చేయడం చాలా



దుర్లభమైన పని, అధికారులు శెలవు పెట్టి పోవడం,రాకపోవడం వల్ల పెద్ద పులుల ఆవాసం పూర్తిగా నాశనం కావడానికి అవకాశం లేక పోలేదు. కావున అటవీశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో చొరవ చూపాలని పర్యావరణన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రి మరియు ఉగాది వేడుకల సందర్భంగా క్రింది స్థాయి వుద్యోగుల కష్టం వర్ణనాతీతం. సీతాకోకచిలుకలు జీవవైవిద్యం ఎన్నో వింతలు విశేషాలు ఉన్న నల్లమల లో ఆకస్మిక తనిఖీలు ఆ శాఖ అధికారులు మర్చిపోవడంతోనే వీటన్నిటికీ సమాధానాలు పర్యావరణ ప్రేమికులకు అటవీ శాఖ అధికారులు చొరవ తీసుకుంటారా లేక వదిలేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం

# ఘనంగా ఉరుసు మహోత్సవం..

**చాగలమర్రి మే 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన చాగలమర్రిలోని కట్ట మీది దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం శనివారం ఉరుసు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉరుసు మహోత్సవానికి ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అ



ఖిలప్రియ హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాలకు మతాలకు , వర్గాలకు, పార్టీలకు అతీతంగా ఉరుసు మహోత్సవంలో పాల్గొనడం పట్ల నిర్వహకులను అభినందించారు. మాజీ సర్పంచ్ అన్సర్ భాష, మోలాలి, కొలిమి హుస్సేన్ వలి, కొలిమి షరీఫ్, కొరిమి మహబూబ్ బాషా, కొలిమి మాబు సున్న, దర్గా కమిటీ సభ్యులు, భూమా అభిమానులు, పార్టీ నాయకులు ఉన్నారు.

# నేడు నీట్ పరీక్షలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**: కర్నూలులో 16 పరీక్షా కేంద్రాల్లో 5,040 మంది విద్యార్థులు**

**కర్నూలు, మే 02, ప్రభాతవార్త :**

రేపు (మే 3) మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా కర్నూలు పట్టణంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కర్నూలు పట్టణంలోని మొత్తం 16 పరీక్షా కేంద్రాల్లో 5,040 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా జరిగేలా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టింది. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాకపోకల నియంత్రణకు అదనపు పోలీసు సిబ్బందిని నియమించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై కఠిన నిఘా కొనసాగించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ట్రాఫిక్ సమస్యలను ముందుగానే అంచనా వేసుకుని పరీక్షా కేంద్రాలకు సమయానికి ముందే చేరుకోవాలని సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉండనున్నందున, ప్రజలు అనవసరంగా గుమికూడకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# మహిళల రక్షణ సామాజిక బాధ్యత

**ప్యాపిలి మే2 ప్రభాతవార్త:**

మహిళల రక్షణ సామాజిక బాధ్యత అని డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అన్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో శనివారం మహిళల రక్షణపై అవగాహనసమావేశాన్ని నిర్వహించారు.



ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరోధం, ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ నేరాలు వంటి విషయాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివరించారు. అదేవిధంగా క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్స్ వంటి శక్తి యాప్‌లను వినియోగించుకోవాలని కోరారు. మహిళలు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, చట్టం వారి పక్షాన ఉందని పోలీసులు స్పష్టం చేశారు. కుటుంబాలు కూడ బాలికల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భారతి, డోన్ రూరల్ ఎస్సై శక్తి టీం ఇన్‌చార్జి మమత, ప్యాపిలి ఎస్సై నాగార్జున, మహిళ కమిటీ సభ్యులు,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీశైలంలో చలివేంద్రాలు ప్రారంబించిన ఈఓ




**శ్రీశైలం ప్రాజెక్టు,మే02,ప్రభాతవార్త :**

శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో శనివారంనాడు దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు నూతనంగా దేవస్థానం వైద్యశాలకు ఎదురుగా చలివేంధ్రంను ప్రారంభించారు.శ్రీశైలం మల్లన్న దర్ధనార్ధం వచ్చే భక్తుల సౌకరా ్యర్థం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకోని ఏర్పాటు చేసారు.క్షేత్రంలో ఆయా ప్రాంతాల్లో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేసారు.ఈ చలివేంద్రాల్లో భక్తులు చల్లని మంచినీటితో పాటు మజ్జిగను కూడా స్వీకరించవచ్చునని భక్తులకు పిలుపునిచ్చారు.ఈ చలివేంద్రాల్లో శివసేవకుల స్వచ్ఛంద సేవలను ఉపయేగించుకోవడం జరుగుతుందన్నారు.దేవస్థానం సూచనల మేరకు సత్రాల వారు కూడా చలివేంద్రాలను ఏరా ్పటు చేసారన్నారు.ఈ చలివేంద్రాలన్నింటిని భక్తులు ఉపయేగించుకోవాలని కొరారు.ఈ కార్యక్రమంలో ఈఈ నరసింహరెడ్డి,పర్యవేక్షకులు పి.దేవిక,హిమబిందు,శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు పరిశీలకులతో సమావేశం

**కర్నూలు అర్బన్ మే 2 ప్రభాతవార్త :**

వైసిపి జిల్లా అధ్యక్షుడు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్వీ కాంప్లెక్స్‌లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు పరిశీలకులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడి కార్డ్స్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. అలాగే వార్డు పరిశీలకులు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను శ్రద్ధగా విని వాటికి పరిష్కారాలు సూచించారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఐడి కార్డ్స్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, వార్డు పరిశీలకులు పాల్గొన్నారు.

